

## మతసామరస్యానికి ప్రతిక బక్రీద్

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 6:**
బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు సోదరీమణులు ఎంతో సంతోషంగా బక్రీద్ పండగను జరుపుకోవాలని, బక్రీద్ పండుగ సందర్భంలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా ఏర్పాట్లు చేయాలని కోరుతూ ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# హోరా హోరీగా జరుగుతున్న బీచ్ కబడ్డీ పోటీలు...

## ప్రజల ఆదరణతో చెలరేగి ఆడుతున్న క్రీడాకారులు

## బీచ్ క్రీడలకు హబ్ గా మచిలీపట్నం బీచ్.

## వాటర్ స్పోర్ట్స్ కు కేంద్రంగా మచిలీపట్నం బీచ్..కొల్లు రవీంద్ర..!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్,06**
వాటర్ స్పోర్ట్స్ కు కేంద్రంగా మచిలీపట్నం బీచ్ మారుతుందని రాష్ట్ర ఘనులు, భూ గర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ ల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నం బీచ్ లో శుక్రవారం మంత్రి మాట్లాడుతూ బీచ్ క్రీడలకు మచిలీపట్నం బీచ్ ఎంతో అనువైందని భవిష్యత్తు లో ఈ బీచ్ బీచ్ క్రీడలకు హబ్ గా మారుతుందన్నారు. ప్రజలు కూడా ఉత్సాహంగా బీచ్ ఫెస్టివల్ లో పాల్గొంటున్నారన్నారు. మచిలీపట్నంలో మసులా బీచ్ ఫెస్టివల్ లో భాగంగా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నిర్వహిస్తున్న 12 వ జాతీయ బీచ్ కబడ్డీ సీనియర్ పురుషులు, మహిళల పోటీలు అంగరంగ వైభవంగా గురువారం రాత్రి 7 గంటలకు మొదలై అర్ధ రాత్రి వరకు జరిగాయి. ఈ పోటీలకు దేశం నలుమూల నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలు 22 టీమ్ లు, పురుషులు 23 టీములు పాల్గొన్నారు. ఈ పోటీల్లో భాగంగా మొదటి రోజు జరిగిన లీగ్ మ్యాచ్ లలో పాల్గొన్న టీమ్ లు అందులో గెలుపొందిన జట్ల వివరాలు...

**సీనియర్స్ మహిళల జట్ల పోటీల వివరాలు...**

బీహార్ పై ఉత్తరప్రదేశ్ జట్టు
50/5 పాయింట్ల తేడాతో విజయం సాధించింది...

గోవా పై హర్యానా జట్టు
49/6 పాయింట్ల తేడాతో విజయం సాధించింది...

డిల్లీ పై ఆంధ్రప్రదేశ్ జట్టు
53/17 పాయింట్ల తేడాతో విజయం సాధించింది...

విదర్భ పై హిమాచల్ ప్రదేశ్ జట్టు 60/16 పాయింట్ల తేడాతో విజయం సాధించింది...

తెలంగాణ పై వెస్ట్ బెంగాల్ జట్టు 47/46 పాయింట్ల తేడాతో విజయం సాధించింది...

పాండిచ్చేరి పై పంజాబ్ జట్టు 52/19 పాయింట్ల తేడాతో విజయం సాధించింది...

ఉత్తరాంచల్ పై తమిళనాడు జట్టు 59/55 పాయింట్ల తేడాతో విజయం సాధించింది...

కర్ణాటక పై రాజస్థాన్ జట్టు 55/12 పాయింట్ల తేడాతో విజయం సాధించింది...

**పురుషుల విభాగం జట్ల పోటీల వివరాలు...**

ఒడిస్సా పై కేరళ జట్టు 51/41 పాయింట్ ల తేడాతో విజయం సాధించింది..

విదర్భ పై ఢిల్లీ జట్టు 45/10
పాయింట్ల తేడాతో విజయం సాధించింది..

చత్తీస్గడ్ పై మహారాష్ట్ర జట్టు 54/18 పాయింట్ల తేడాతో విజయం సాధించింది..

జార్ఖండ్ పై హర్యానా జట్టు 55/14 పాయింట్ల తేడాతో విజయం సాధించింది..

తెలంగాణ పై ఆంధ్రప్రదేశ్ జట్టు 49/22 పాయింట్లు తేడాతో విజయం సాధించింది

కర్ణాటక పై ఉత్తరాఖండ్ జట్టు 47/26 పాయింట్ల తేడాతో విజయం సాధించింది..

పాండిచ్చేరి పై ఉత్తర ప్రదేశ్ జట్టు 58/32 పాయింట్ల తేడాతో విజయం సాధించింది..

మధ్యప్రదేశ్ పై తమిళనాడు జట్టు 48/33 పాయింట్లు తేడాతో విజయం సాధించింది..









# ప్రాచీన దేవస్థానాల అభివృద్ధికి కృషి చేశారు



**పెన్ పవర్ జూన్ 6 చల్లపల్లి**
వేలాదిమంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. తండ్రి శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బాటలో ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ సేవ చేశారు. మచిలీపట్నం మాజీ ఎంపీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ మృతి పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సంతాపంచల్లపల్లి రాజా శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహుద్దూర్ తనయుడు, మచిలీపట్నం లోక్ సభ నియోజకవర్గ మాజీ ఎంపీ యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ మృతి పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. జమిందారు వ్యవస్థలోనూ, ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ ప్రజలకు సేవ చేసిన ఘన చరిత్ర చల్లపల్లి జమిందారు వంశీయుల స్వంతమన్నారు. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల అనువంశిక ధర్మకర్తలుగా ఈ ప్రాంతంలోని మోపిదేవి, శ్రీకాకుళం, పెద్దకళ్లేపల్లి, యార్లగడ్డ, శివగంగలోని ప్రముఖ ప్రాచీన దేవాలయాల అభివృద్ధి, నిర్వహణలో చల్లపల్లి పూర్వపు జమిందారు శ్రీమంతు రాజా యార్లగడ్డ శివ రామప్రసాద్ బహుద్దూర్ బాటలో అంకినీడు ప్రసాద్, వారి సోదరులు విశేష కృషి చేశారన్నారు. చల్లపల్లిలో శ్రీమంతు రాజా యార్లగడ్డ శివ రామప్రసాద్ బహుద్దూర్ స్థాపించిన ఎస్.ఆర్.వై.ఎస్.పీ హైస్కూల్ ద్వారా వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అంకినీడు ప్రసాద్ మృతి చల్లపల్లి ప్రాంతానికి తీరనిలోటు అన్నారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు.

## ప్రత్తిపాటి ఆదేశాలతో ఈద్గా వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన చైర్మన్ రఫానీ, టిడిపి నాయకులు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 06:**
ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన త్యాగనిరతిని చాటే ఈదుల్ అదా, బక్రీద్ పండుగను పురస్కరించుకొని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు. మునిసిపల్ కమిషనర్ పీ.శ్రీ హరిబాబు పారిశుద్ధ్య కార్మికులుతో బక్రీద్ పండుగ సందర్భంగా వేలాది మంది ముస్లిం సోదరులు ప్రత్యేకంగా నమాజ్ చేసే (ప్రార్థన జరిపే) ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టారు .ఈ పనులను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలుగుదేశం పార్టీ నాయకులు పరివేక్షించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగను పురస్కరించుకొని ప్రార్థనలు చేసుకునేందుకు ఈద్గా కు వచ్చే ముస్లిం సోదరులకు వేసవి తాపం అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు.

## డివిజన్‌లో శానిటేషన్ నిర్వహణ అధ్వానంగా ఉందని, ఎమ్మెల్యే గల్లా మాధవికి ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు..

**పెన్ పవర్ గుంటూరు జూన్ 6**
గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అనేక డివిజన్లలో శానిటేషన్ నిర్వహణ చాలా అధ్వానంగా ఉందని, సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు ఎమ్మెల్యే గల్లా మాధవికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల అర్జీలు స్వీకరించి,వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గల్లా మాధవి ఆదేశాలు జారీ చేశారు.తొలుత టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే గల్లా మాధవి కేక్ కట్ చేసి ఆయనకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. టిటి అకాడమీకి చెందిన విద్యార్థులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి "బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు" అందించారు.అదే విధముగా శ్రీలక్ష్మి నగర్, ఉద్యోగ నగర్ లో సీసీ డ్రైన్లు, రోడ్లు నిర్మించాలని, గుడి నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఉద్యోగ నగర్ కాలనీ వెల్ఫర్ అండ్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న రజక వృత్తిదారుల కోసం శుభకార్యాలు చేసుకోవటానికి "కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఆర్. యం. పి మరియు పిఎంపీ వైద్యులను హెల్త్ ప్రొవైడర్లుగా గుర్తిస్తూ జీవో నెంబర్ 46ను పునరుద్ధరించవలసిందిగా కోరారు. వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు.



## రాష్ట్ర ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులుండాలని కాంక్ష

త్యాగానికి ప్రతీక బక్రీద్.

పండుగ శుభాకాంక్షలు తెలిపిన...

అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్...



**పెన్ పవర బ్యూరో బాపట్ల జూన్ 6:**

బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ తెలిపారు.. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమన్నారు. శనివారం బక్రీద్ నేపథ్యంలో ముస్లిం సోదర సోదరీమణులకు ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు. త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని 'ఖుర్బాని' సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆకాంక్షించారు.

## పురపాలక సంఘం అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో బక్రీద్ పండగ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

టిడిపి పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 06:**

పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులుపఠాన్ సమద్ ఖాన్ మాట్లాడుతూ, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 7వ తారీఖున జరుపుకోబోయే బక్రీద్ పండుగ సందర్భంగా అడ్డరోడ్డు సెంటర్ ఈద్గా, పురుషోత్తపట్నం ఈద్గా వద్ద, మద్దినగరంలోని ప్రత్యేక ఏర్పాట్లు చేయిస్తున్నామని తెలిపారు. అలాగే పండుగ రోజున ఈద్గాకు వచ్చే ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పురపాలక సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని టిడిపి పట్టణ అధ్యక్షులు పటాన్ సమ్మద్ ఖాన్ తెలియజేశారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పోస్టర్ ఆవిష్కరించిన డీఎస్పీ

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 06**

చీరాల డివిజన్ డీఎస్పీ ఎం.డి. మొయిన్, చీరాల రూరల్ సి.ఐ.పి. శేషగిరిరావు, వేటపాలెం ఎస్. ఐ. మీసాల వెంకటేశ్వర్లు కలిసి జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పోస్టర్ మరియు పుస్తకావిష్కరణ వారి చేతుల మీదుగా జరపటం జరిగింది. చీరాల డివిజన్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ లలో దివ్యాంగుల హక్కుల చట్టం విధిగా అమలు పరచాలని సెక్షన్ 92 (ఎ) ప్రకారం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరటం జరిగింది స్పందించిన డి. ఎస్. పి. తన పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ లలో దివ్యాంగుల హక్కుల చట్టం అమలుపరుస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా, జిల్లా కార్యదర్శి సోమిశెట్టి రమేష్, రవితేజ, కొండలు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.




# మసులా బీచ్ ఫెస్టివల్లో హెలీ రైడ్స్ ప్రారంభం













హెలీ రైడ్ తో బీచ్ పరిసరాలను పరిశీలించిన మంత్రి – కొల్లు కొల్లు రవీంద్ర, మంత్రి రాష్ట్ర గనులు, భూ గర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 06:**

మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ లో జరుగుతున్న మసులా బీచ్ ఫెస్టివల్–2025 లో భాగంగా హెలీ రైడ్స్ ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలసి ప్రారంభించారు. అనంతరం హెలికాప్టర్ లో బీచ్ పరిసర ప్రాంతాలతోపాటు మసులా బీచ్ కి వచ్చే పర్యాటకులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించారు. దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద ఈవెంట్ గా గుర్తింపు పొందిన ఈ ఫెస్టివల్ జూన్ 5 నుంచి 8 వ తేదీ ఆదివారం వరకు కొనసాగనుంది.

# త్యాగం, క్షమకు కట్టుబడి ప్రతి ఒక్కరూ తమలోని స్వార్థాన్ని త్యజించాలన్నదే బక్రీద్ ప్రధానోద్దేశం


నియోజకవర్గంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 06:**

చిలకలూరిపేట: పరమపవిత్రమైన 'రంజాన్' తర్వాత ముస్లింలకు మరో ముఖ్యమైన పండగ బక్రీద్. త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండగను ముస్లిం సోదర, సోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ పండుగలో భాగంగా మరణించిన తమ పూర్వీకులు, పెద్దలకు ఇష్టమైన కానుకలు సమర్పించి వారిని స్మరించుకుంటారు. మానవజీవితంలో త్యాగానికి ఉన్న విశిష్టతను చాటిచెప్పడమే బక్రీద్ పండుగ ప్రధానోద్దేశం. త్యాగం, క్షమకు కట్టుబడి ప్రతిఒక్కరూ తమలోని స్వార్థాన్ని త్యజించాలని చెప్పడమే ఈ పండుగలోని పరమార్థం. అటువంటి గొప్ప పండుగను నియోజకవర్గంలోని ముస్లింలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. రాగద్వేషాలకు, తారతమ్యాలకు అతీతంగా ప్రతి ముస్లిం అల్లాహ్ ఆదేశాలకు బద్ధుడై జీవించాలన్నదే బక్రీద్ తెలిపే మరో గొప్ప సందేశం. బక్రీద్ ను 'ఈద్ ఉల్ జుహా' అని కూడా పిలుస్తారు. ఇస్లాంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ముస్లింలు ఈ నెలలోనే ప్రారంభించడం మరో విశేషం. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.



## నివేదిత హై స్కూల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా పురస్కారం




**ఇంకొల్లు, పెన్ పవర్, జూన్ 06**

నివేదిత హై స్కూల్, ఇంకొల్లు – ప్రతిభ అవార్డుకు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన పాఠశాల యాజమాన్యం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 2024-25 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి ప్రతిభ అవార్డ్స్ కు నివేదిత హై స్కూల్, ఇంకొల్లు కి చెందిన విద్యార్థులు మాదాల సిద్ధార్థ,కుమ్మరి అమిత్ పాల్ ఎంపిక అయ్యారు. ఈ గర్వకారణమైన విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు పాఠశాల చైర్‌పర్సన్ సుబ్బారావు , అకాడెమిక్ డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ విశిష్ట పురస్కారము నివేదిత పాఠశాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ప్రిన్సిపల్ డా. పూసపాటి వేదాద్రి పత్రికా ముఖంగా తెలియజేశారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు.




**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 06**

వేటపాలెం మండల పరిధిలో అనూహ్య రీతిలో దారుణ హత్య జరిగింది. డి. ఎస్. పి. మోయిన్ శుక్రవారం వేటపాలెం పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజాం పట్నం మండలం దారేసుపాలెం కు చెందిన ఈగ వెంకటేశ్వరరావు ఎనిమిది సంవత్సరాల క్రితం రామన్నపేట పంచాయతీలోని వినాయకపురం నివాసం ఏర్పరచుకున్నాడని ఆ క్రమంలో అదే ప్రాంతంలో ఉంటున్న మానికల దీపికటవేటగిరి ప్రమీల(24)తో పరిచయం ఏర్పరచుకొని చనువుగా ఉండేవాడని, ఆ తరువాత సైకం నాగబాబు తో పరిచయం ఏర్పరచుకొని అతనితో శారీరక సంబంధం కొనసాగిస్తూ నాగబాబుతో తనని పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేస్తూ పెళ్లి చేసుకోకపోతే నాగబాబుని తన భార్యతో కాపురం చేయనివ్వనని తరచూ బెదిరిస్తూ, అంతేకాక కుల పెద్దలతో చెబుతానని బెదిరిస్తూ ఉండడంతో హత్య కేసులో ముద్దాయిలైన ఈగ వెంకటేశ్వరరావు, సైకం నాగబాబు ఎలాగైనా ఆమెను చంపి అడ్డు తొలగించుకోవాలి అని అనుకున్నారన్నారు. మృతురాలికి మద్యం సేవించే అలవాటు ఉండటంతో గత నెల 30 వ తారీకున ముద్దాయిలిద్దరూ మద్యం సేవించడానికి రమ్మని పిలిచి పందిళ్ళపల్లి నుండి తిమ్మసముద్రం వెళ్లే దారిలో ద్విచక్ర వాహనంపై మృతురాలని ఎక్కించుకొని ముసలమ్మ కాలువ గట్టు మీదగా వెళ్లి పలవాల శివరాం పొలంలో కూర్చొని ముగ్గురు మద్యం సేవించారని అనంతరం వారి పెళ్లి ప్రస్తావన వచ్చి వాగ్వివాదం రావడంతో పక్కన ఉన్న బీరు బాటిల్తో ఆమె తలమీద బలంగా కొట్టడంతో స్పృహ తప్పి పడిపోగా ఆమె చున్నీ తో ఆమె మెడకు వేసి లాగి ముద్దాయిలు ఇద్దరు హత్య చేశారని అన్నారు. అనంతరం ఆమెను ఒక ఫ్లెక్సీలో చుట్టి ద్విచక్ర వాహనంపై తీసుకొని పూడ్చి పెట్టడం జరిగిందన్నారు. మృతురాలు గత నెల 30వ తారీకు నుండి కనబడడం లేదని మృతురాలి అత్త అయిన మానికల పద్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చీరాల డిఎస్పి మోయిన్ చీరాల రూరల్ సిఐ శేషగిరిరావుకు అప్పగించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారించి అనుమానితులుగా ఉన్న ముద్దాయిలను ఆరవ తారీకు ఉదయం అదుపులోనికి తీసుకొని విచారించగా ముద్దాయిలు తాము చేసిన నేరాన్ని ఒప్పుకొని మృతురాలిని పూడ్చిపెట్టిన ప్రదేశమును వారు గుర్తించారు.

ఈ విషయమై వేటపాలెం మండల తాసిల్దార్ శివ పార్వతి తెలియపరచామన్నారు. వీరందరి సమక్షంలో చీరాల ఏరియా వైద్యశాల డాక్టర్ల సమక్షంలో తవ్వించి మృతురాలి మృతదేహాన్ని వెలికి తీసి సంఘటనా స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించారు. మృతురాలికి ఉన్న కుడి ముంజేతిపై ఉన్న పచ్చబొట్టు, మృతురాలి కుడి కాలి నాలుగో వేలు మిగతా వేళ్ల కంటే పైకి ఉండటం వలన మృతురాలు తల్లి ఇతర బంధువులు మృతురాలని గుర్తుపట్టడం జరిగిందన్నారు. ఈ కేసును చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు విమన్ మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి ముద్దాయిలను ఇద్దరినీ అరెస్టు చేశామన్నారు. ఈ కేసును శాఖచక్యంగా చేదించిన చీరాల రూరల్ సీ.ఐ. శేషగిరిరావు, వేటపాలెం ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# ప్రజా దర్బార్ లో 87 అర్జీలు స్వీకరణ



**చీరాల, పెన్ పవర్, జూన్ 06**

చీరాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండయ్య కుమారుడు టిడిపి యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొని సమస్యలపై వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 87 అర్జీలు వచ్చినట్లు అమర్నాథ్ చెప్పారు. వాటిని ఆయా శాఖల అధికారులకు బదలాయించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ కౌతరపు జనార్ధన్ , గంజి పురుషోత్తం , యర్ర శివ నాగమల్లేశ్వరి, కారంపూడి పద్మిని , ప్రసన్న, బిజెపి చంద్ర, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యార్థికి ప్రతిభ అవార్డు




**మాచర్ల జూన్ 06 ( పెన్ పవర్ న్యూస్)**

మాచర్ల పట్టణంలోని స్థానిక నారాయణ స్కూల్ విద్యార్థిని ఎన్ విజయ శ్రీ సాయి తేజస్విని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డు కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా

మండల విద్యాశాఖాధికారి అల్లి.సురేష్ గారు - నారాయణ స్కూల్ జిల్లా ఏజీయం లక్ష్మణ్ రెడ్డి పాల్గొని విద్యార్థిని తేజస్విని శాలువాతో సన్మానించి మెమెంటో ను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి,మండల విద్యాశాఖాధికారి సురేష్, స్కూల్ జిల్లా ఏజీయం లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థిని తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగనిరతికి నిదర్శనం బక్రీద్

**- టిడిపి జిల్లా అధ్యక్షులు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 6:**

త్యాగనిరతికి మతసామరస్యానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తెలిపారు. త్యాగం, సహనం రెండూ బక్రీద్ పండగ ఇచ్చే సందేశాలన్నారు. బక్రీద్ పండుగ ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు రాజశేఖర్ బాబు చెప్పారు.

# అన్నదాతకు చిరు కానుక

**ఉచితంగా 11,400 ధాన్యం కిట్ల కేటాయింపు**

**చిత్తూరు, పెన్ పవర్, జూన్ 06**

సాగు తప్పినా పప్పు, చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్, రబీ సీజన్లకు కంది విత్తు కిట్లు 7,800, ఉద్దులు 2,800, రాగులు 800 కిట్లు కేటాయించారు. జిల్లాకు మూడు రకాల విత్తన మినీ కిట్ల (ఒక్కోటి 4 కిలోలు) రూపంలో అందజేయనున్నారు. ఏపీ సీడ్స్ తదితర ఏజెన్సీలు నిర్దేశిత లక్ష్యం ప్రకారం మండలాలకు వీటిని సరఫరా చేస్తాయి. ఈ నెలాఖరుకు మినీ కిట్లు రైతులకు అందజేసేందుకు చర్యలు చేపట్టారు. గత వైకాపా పాలనలో కేవలం వేరుసెనగ, కంది రకాలు అరకొరగా అందజేసి వాటినీ వైకాపా నేతలే సొంతం చేసుకునేవారు. విత్తన కిట్ల పంపిణీలో సన్న, చిన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

రాగులు: వైకాపా పాలనలో ఒక్క రాగి గింజ ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం రాగుల సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించింది. ఖరీఫ్, రబీ సీజన్లకు 800 కిట్లు కేటాయించింది.

కంది: జిల్లాలో ఖరీఫ్‌లో వేరుసెనగలో అంతర పంటతో పాటు 2,500 హెక్టార్లలో సాగు చేస్తారు. దీన్ని పెంచాలన్న లక్ష్యంతో ఉచితంగా 7,800 మినీ కిట్లు అందజేయనున్నారు.

ఉద్దులు: ఉద్ది పంట ఖరీఫ్‌లో తక్కువగా, రబీలో తూర్పు ప్రాంత మండలాల్లో విస్తారంగా సాగు చేస్తారు. జిల్లా వ్యాప్తంగా ఉద్దుల సాగు విస్తరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 2,800 కిట్లు అందజేయనుంది.

# పీటర్ పాల్ మినిస్ట్రీ వ్యవస్థాపకుల జన్మదిన సందర్భంగా అన్నదానం

## పీటర్ పాల్ మినిస్ట్రీ వ్యవస్థాపకుల జన్మదిన సందర్భంగా అన్నదానం

### కావలిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న క్రైస్తవులు, ప్రజలు













**కావలి, జూన్ 6 (పెన్ పవర్):**

స్థానిక వెంగళరావు నగర్‌లోని పీటర్ పాల్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు దేవరకొండ సుదీర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా క్రైస్తవ బోధకులు, నెల్లూరు జిల్లాతో పాటు కావలి పరిసర ప్రాంతాల నుండి వచ్చిన అనేక మంది నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సుదీర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కావలి పట్టణంలోని బిట్రగుంట ఆదరణ కేంద్రం, బుడమగుంట కాలనీ తదితర ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, క్రైస్తవులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోధకుడు జైపాల్ మాట్లాడుతూ : "ఈ కుటుంబం గత కొంతకాలంగా కావలిలో పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ, ప్రతి ఆదివారం క్రైస్తవులకు బోధనలు అందించే కార్యాచరణ చేపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేద క్రైస్తవులకూ సేవలందించడం విశేషం," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పా. డేటి థామస్, జగన్, నెల్లూరు నుంచి వచ్చిన అభిమానులు, చర్చ్ పెద్దలు పాల్గొన్నారు. వారు దేవరకొండ సుదీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, "వారి కుటుంబం దేవుని ఆశీస్సులతో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్నదే మా ఆకాంక్ష," అని నిండు మనసుతో ప్రార్థించారు.

# ఘనంగా శ్రీ భూ సమేత స్వయంభు చెన్నకేశవ స్వామి పున ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన - కాగిత దంపతులు





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 06:**

శ్రీ భూ సమేత స్వయంభూ చెన్నకేశవస్వామి ఆలయంలో భక్తుల మధ్య ఘనంగా జరిగిన పునః ప్రతిష్ఠా మహోత్సవం పెడన నియోజకవర్గం గూడూరు మండలం తరకటూరు గ్రామంలో శ్రీ భూ సమేత స్వయంభూ చెన్నకేశవస్వామి ఆలయం ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ వారి సతీమణి కాగిత శిరీష స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనంతో ఆధ్యాత్మికానందాన్ని పొందారు. పూజారులు వేద మంత్రోచ్చారణలతో శోభాయమానంగా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. శోభాయాత్ర, అన్నదాన కార్యక్రమాలు భక్తుల హృదయాలను గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు..

**14 కౌంటర్ల ద్వారా టోకెన్ల జారీ**



**తిరుపతి, పెన్ పవర్, జూన్ 06**

తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. తిరుపతిలోని అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో శ్రీవారి భక్తులకు ఉచితంగా అందజేసే ఎస్ఎస్‌డీ (స్లాటెడ్ సర్వ దర్శన్) టోకెన్ల జారీకి ఉన్న 10 కౌంటర్లతో పాటు అదనంగా మరో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తంగా 14 కౌంటర్లు అందుబాటులో తీసుకొచ్చారు. ఇందులో శ్రీవారిమెట్టు కాలినడక మార్గంలో తిరుమలకు వెళ్లే భక్తుల కోసం 5 కౌంటర్లను కేటాయించారు. వారికి దివ్యదర్శనం టోకెన్లు శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి అందించారు. మిగిలిన 9 కౌంటర్లలో సర్వదర్శన టోకెన్లు అందజేసే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో భక్తులు మధ్యాహ్నం 12 గంటల నుంచే క్యూలైన్లలోకి చేరుకుంటున్నారు. శుక్రవారం వర్షంలో తడుస్తూనే టోకెన్ల కోసం కౌంటర్ల వద్ద భక్తులు వేచి ఉన్నారు. క్యూలైన్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తితిదే అధికారులు చర్యలు తీసుకున్నారు.

# రైతు బాంధవుడు మన ఏలూరి

## - మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వ పొగాకు కొనుగోళ్లు

## - అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కు రైతుల జేజేలు









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూన్ 06**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చరిత్రలో మొట్టమొదటి సారి మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు చేపట్టడం పట్ల పొగాకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డుల ద్వారా హెచ్ డీ బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని పట్టువదలని విక్రమార్కుడిలా రైతుల సమస్యలను ముఖ్యమంత్రి, మంత్రులకు, ఉన్నతాధికారులకు సవివరంగా వివరించి ప్రభుత్వం రాష్ట్రంలో ఏడు మార్కెట్ యార్డుల ద్వారా హెచ్ డీ బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకోవడం వెనుక పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు అవిరళ కృషిని రైతులందరూ వేనోళ్ళ కొనియాడుతున్నారు. కంపెనీలు కొనగా మిగిలిన ఉత్పత్తి ప్రభుత్వం కొంటుందని, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడు, చిలకలూరిపేట, మద్దిపాడు యార్డుల ద్వారా హెచ్ డి బార్లీ పొగాకును కొనుగోలు చేస్తుందంటే రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఏలూరి కృషి అని రైతులు అంటున్నారు. హెచ్ డీ బర్లీ పొగాకును ఐటీసీ, జీపీఐ సంస్థలు కలిపి 25 మిలియన్ కిలోలు, చిన్న కంపెనీలు 20 మిలియన్ కిలోల చొప్పున కొనాలని, రెండు గ్రేడ్ల రకాలుగా కొనాలని కంపెనీలకు ప్రభుత్వం ఆదేశించింది. ప్రధాన రకాన్ని క్వింటాలుకు రూ.12 వేలకు తగ్గకుండా సేకరించాలని, అసలే డబ్బులు లేక ఆర్థిక కష్టాలలో ఉన్న ప్రభుత్వానికి ఈ పొగాకు నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయటం వల్ల ప్రభుత్వం పై, షుమారు రూ.300 నుంచి రూ.350 కోట్ల పైబడి ఆర్థిక భారం పడనున్న రైతుల శ్రమను గుర్తించి కష్టాలలో ఉన్న రైతాంగానికి, ఒక సామాన్య రైతు బిడ్డగా రైతు కష్టం తెలిసిన వ్యక్తిగా, వారికి అండగా నిలబడి, అండగా నేనున్నానని, రైతాంగానికి భరోసా ఇచ్చిన ఏలూరి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు, చరిత్ర సృష్టించే వారే చరిత్రలో నిలిచిపోతూ ఉంటారు అందులో రాష్ట్ర చరిత్రలో ఒకరు పర్చూరు చరిత్రలో ఒకరు వారే రైతు సంక్షేమ పక్షపాతి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు.

**రైతుల్లో ఆనందం... సీఎంకు ధన్యవాదాలు...**

తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న పొగాకు రైతులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడంతో రైతుల్లో ఆనందం వెల్లి విరిసింది. పర్చూరులో రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం తీసుకున్న నిర్ణయం పట్ల కృతజ్ఞతగా పర్చూరులో ప్రదర్శన నిర్వహించారు. బొమ్మల సెంటర్లోని ఎన్టీఆర్ ,అంబేద్కర్ , వంగవీటి రంగా విగ్రహాలకు రైతుల పూలమాల వేశారు. కూటమి ప్రభుత్వం... రైతు ప్రభుత్వం ... జయహో చంద్రబాబు... జై ఏలూరి... అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రైతుల పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతుల పక్షపాతిగా రైతుల కోసం నిరంతరం ఎమ్మెల్యే ఏలూరి కృషి చేస్తున్నారని కొనియాడారు. రైతుల కోసం నల్లబర్లీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించడంలో ఎమ్మెల్యే ఏలూరి కృషి అమోఘం అన్నారు. దేశ చరిత్రలో ప్రభుత్వం నల్ల బర్లీ పొగాకు కొనుగోలు చేసిన దాఖలాలు లేవని, ఎమ్మెల్యే ఏలూరి చొరవతోనే ప్రభుత్వం పొగాకు కొనుగోలుకు రంగంలోకి దిగిందని పేర్కొన్నారు.

## శ్రీ సీతారామ స్వామి వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**కందుకూరు పెన్ పవర్, జూన్ 6**

మండలంలోని కోవూరు పంచాయతీ పరిధిలోని వలేటివారిపాలెం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వార్షికోత్సవ మహోత్సవం శుక్రవారం ఎంతో వైభవంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రఘోషల మధ్య జరిగిన హోమాలు, సీతారామ కల్యాణం కార్యక్రమం భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ,ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందిస్తాం అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య , రమణయ్య ఇతర పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో ఆలయ కమిటీ తరపున ఎమ్మెల్యే కి ఘనంగా సత్కారం చేశారు.

## షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ 2025 కి ఎంపికైన ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు










**కందుకూరు పెన్ పవర్, జూన్ 6**

పదవతరగతి పరీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకుని షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ కి కందుకూరు మండల పరిధిలో మొత్తం ఎనిమిది మందిని ఎంపిక చేయగా వారిలో 5 మంది విద్యార్థులు కందుకూరు ఆక్స్ఫర్డ్ విద్యార్థులు ఎంపిక అవడం సంతోషకరమని ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థలు చైర్మన్ ఉన్నం భాస్కరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను,ఉపాధ్యాయులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు.

# బక్రీద్ విశిష్టత, త్యాగానికి నిదర్శనం



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 6**

ఇస్లామీ కేలండర్ ప్రకారం 12వ నెల యైన జుల్ హజ్జా 10వ తేదీన బక్రీద్ పండుగ జరుపుకొంటారు. ఈ పండుగ 3 రోజుల పాటు జరుపుకుంటారు. ఈ నెలలోనే హజ్ తీర్థయాత్రకు ముస్లీం సోదరులు వెళతారు. ఈ యాత్రకొరకు సౌదీ అరేబియా లోని మక్కా నగరానికి వెళ్ళి మస్జిద్-అల్-హరామ్ లోని కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేస్తారు. ఈ పండుగ రంజాన్ పండుగ జరిగిన 70 రోజుల తరువాత బక్రీద్ జరుపుకుంటారు. అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్. ఇస్లాం క్యాలెండర్లోని బక్రీద్ మాసంలో 11వ రోజున ఈ పండగను జరుపుకోవడం ఆనవాయితీ. సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి జనవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ భూమండలానికి 80వేల మంది ప్రవక్తల్ని పంపినట్లు ముస్లింల ఆరాధ్యగ్రంథం దివ్యఖురాన్ తెలుపుతోంది . వారిలో ఒకరు ప్రవక్త హజరత్ ఇబ్రహీం. అల్లాహ్‌పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం గడపాలని మానవాళికి బోధిస్తున్న ప్రవక్తల్లోని విశ్వాసాన్ని కూడా గ్రహించేందుకు అల్లాహ్ అనేక పరీక్షలతో పరీక్షించేవారు. ఈ క్రమంలో ప్రవక్త ఇబ్రహీం అనేక పరీక్షల్లో తన విశ్వాసాన్ని నిరూపించినట్లు పవిత్ర ఖురాన్ వివరించింది. ఈ క్రమంలోనే హజరత్ ఇబ్రహీం, ఆయన సతీమణి హాజీరాలకు వారి వృద్ధాప్యంలో అల్లాహ్ వారికి సంతానప్రాప్తి కలిగించారు. లేక లేక కలిగిన తమ కుమారుడు ఇస్మాయిల్‌ను వృద్ధ దంపతులు అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో ఒక రోజు రాత్రి ఇబ్రహీం తమ కుమారుడు ఇస్మాయిల్‌ను అల్లాహ్‌పేర బలిదానం చేస్తున్నట్లు కలగంటారు. దీంతో అల్లాహ్ తన కుమారుడిని బలిదానం కోరుకుంటున్నారని గ్రహించిన ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్‌ను బలిదానం (ఖుర్బానీ) ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. తండ్రి అంతరంగాన్ని గమనించిన కుమారుడు ఇస్మాయిల్ కూడా అల్లాహ్ మార్గంలో బలయ్యేందుకు సిద్ధపడ్డారు. బలి ఇచ్చే సమయంలో పుత్రవాత్సల్యం అడ్డువస్తే. తనకు బలి ఇవ్వకుండా తన తండ్రి వెనకడుగు వేస్తే, అల్లాహ్‌తో విశ్వాసఘాతకుడిగా మిగిలి పోకుండా , కళ్లకు గంతలతో తనను బలిఇవ్వమంటూ తండ్రికి సూచిస్తారు. ఆ మేరకు అల్లాహ్ నామస్మరణతో తన కుమారుడిని బలి ఇచ్చేందుకు గొంతుపై కత్తిపెట్టిన క్షణంలో త్యాగ నిరతికి మెచ్చిన అల్లాహ్ ఆఖరు క్షణంలో అల్లాహ్ ఇస్మాయిల్‌ను తప్పించి అదే స్థానంలో ఒక దుంబా (పొట్టేలు) ను ప్రత్యక్ష పరుస్తారు. దీందో పొట్టేలు గొంతు తెగి అల్లాహ్‌మార్గంలో అది ఖుర్బాన్ అవుతుంది.ఇబ్రాం త్యాగనిరతిని మెచ్చిన అల్లాహ్ ఆరోజు నుంచి ఈదుల్ అజ్ హా (బక్రీద్) పండగరోజున జంతు బలి ఇవ్వాలనీ, ఈ విధానాన్ని ప్రళయం వరకు కొనసాగించాలనీ, నిర్దేశించినట్లు ఇస్లాం చెబుతోంది.

# యోగాతోనే ఆరోగ్యం ఐసిడిఎస్ అంగన్‌వాడీ కేంద్రాల్లో యోగా దినోత్సవం


**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 6**

యోగా తోనే ఆరోగ్యమని మటుకుల అంగన్వాడీ కార్యకర్త సుజాత అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పుల్లల చెరువు మండలం ముటుకుల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త సుజాత ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక, మానసిక రుగ్మతలను యోగ ఆరోగ్యం సాధనతోనే అధిగమించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ



ప్రతీ రోజూ 30 నిమషాలు సమయమైనా యోగ సాధన చెయ్యాల న్నారు. యోగ సాధన వలన శ్వాసకోస సంబంధిత వ్యాధులతోపాటు, డయాబిటిస్, బ్లడ్ ప్రజర్ మరియు ఇతర వ్యాధులు కూడా నయం అవుతా యన్నారు. మానసిక ఒత్తిడిని తట్టుకో నేందుకు పిల్లలచేత తప్పనిసరిగా ప్రతీరోజూ యోగా సాధననువిధిగా చెయ్యాలన్నారు. అంగన్వాడీ కార్యకర్త సుజాత యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో తల్లులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డ్స్ ఎంపికైన శ్రీ సంస్కృతి విద్యార్థి



**కందుకూరు పెన్ పవర్, జూన్ 6**

షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ 2025 కి ఎంపికైన కందుకూరు లోని శ్రీ సంస్కృతి స్కూల్ విద్యార్థి కోడూరి జశ్వంత్ రెడ్డి ఎంపిక కావడంపై చైర్మన్ కొంకా చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో కాంపిటేటివ్ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ అవార్డుకు ఎంపికైన జస్వంత్ రెడ్డికి చైర్మన్ కొంకా చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.